

# హైదరాబాద్ వార్త

## ఎలుక దాడిలో బాలుడికి గాయం

పేట్‌బషీరాబాద్, మార్చి11 ప్రభాతవార్త: కొంపల్లి మెక్‌డొనాల్డ్ ఔట్‌లెట్‌లో ఓ బాలుడిని ఎలుక కరచిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. మార్చి9న హెన్రిక్స్ అనే వ్యక్తి తన 8ఏళ్ళ కుమారుడు డ్వైన్ హెన్రిక్స్‌ను తీసుకొని హైటెన్షన్ రోడ్డులోని మెక్ డొనాల్డ్ ఔటలెట్‌కు వెళ్ళాడు. ఔట్‌లెట్‌లోని ఒక టేబుల్ వద్ద కూర్చొని ఆర్డర్ ఇచ్చిన ఆహారాన్ని తింటుండగా అకస్మాత్తుగా ఒక ఎలుక వాష్‌రూం నుంచి బయటకు వచ్చి డ్వైన్ హెన్రిక్స్ ఎడమ కాలి పైకి ఎగిరి తొడ భాగంలో కరిచింది. అప్రమత్తమైన బాలుడి తండ్రి ఎలుకను బయటకు విసిరివేసి ఆసుపత్రికి తీసుకెళ్ళగా బాలుడికి 7కుట్లు పడ్డాయి. దీంతో బాలుడి తండ్రి మెక్‌డొనాల్డ్ యాజమాన్యంపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## మద్యం సీసాలను అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తి అరెస్టు

### 192 మద్యం సీసాలు స్వాధీనం

మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త : మద్యం సీసాలను అక్రమంగా నిల్వ ఉంచిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి సుమారు 192 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేటలోని ఓ ఇంట్లో రాజేష్ పటేల్ (24) అక్రమంగా మద్యం సీసాలను నిలువ ఉంచారని సమాచారం అందడంతో ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇంటివద్దకు చేరుకుని రాజేష్ పటేల్‌ను అరెస్టు చేసి అతని వద్దనుండి సుమారు 192 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి



కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ మండలం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జానకమ్మ, బిఆర్‌ఎస్ నాయకులు

చార్మినార్, మార్చి 11 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మండలం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జానకమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం వేడుకలు సందర్భంగా శనివారం చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు కలిసి చేలాపురలోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సిఐ జానకమ్మతో పాటు పలువురు మహిళా ఎస్‌ఐలు, మహిళా కానిస్టేబుళ్ళను శాలువ కప్పి, మిఠాయిలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జానకమ్మ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రగతి పథంలో నడవాలని కోరారు. చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు టి.రవీశ్వర రావు, నిమ్మగడ్డ రమేష్, మహ్మద్ హామేర్, మెహజబీన్, అనూషగౌడ్, మనీష్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ జలగలు

**అడ్డూఅదుపు లేని వడ్డీ వ్యాపారులు ఆగడాలు**

**అమాయకులు అప్పుఇచ్చి వేధింపులు**

**ఎక్కువ వడ్డీ చెల్లించలేక గగ్గోలు పెడుతున్న చిరువ్యాపారులు**



హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: తప్పని పరిస్థితుల్లో వడ్డీకి డబ్బులు తీసుకుంటే వ్యాపారుల నడ్డీ విరుస్తున్నారు. అవసరాలను గుర్తించి వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ చిరువ్యాపారులను నిలువునా ముంచుతున్నారు. వందకు 3నుండి30 శాతం వసూలు చేస్తున్నారంటే ఏపాటి సంపాదిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇలా నగరంలో వడ్డీవ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుతోంది. ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడి సంపాదించిన డబ్బు ఈవ్యాపారులకు చెల్లించే వడ్డీలకే సరిపోతుందని సామాన్యులు, చిరువ్యాపారులు వాపోతున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ఎంతోమంది పేదలు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జీవిస్తున్నారు. కూరగాయలు, పండ్లు, చిన్నచిన్న టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏదైనా వ్యాపారం చేయడానికి లోన్‌కోసం బ్యాంకుకు వేళ్తే వారు పెట్టే నిబంధనలు తట్టుకోలేక అప్పటికే డైలీఫైనాన్స్ పేరుతో బస్తీల్లో మాటువేసిన మాఫియా వైపు వెళ్తున్నారు. ప్రజల అవసరాన్ని అసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేస్తున్నారు. నగరంలోని ఎల్‌బినగర్, ఎన్‌టిఆర్ నగర్, మలక్‌పేట్, రాంనగర్, ఇంకా నగరంలోని మార్కెట్లు, వ్యాపార సముదాయాలున్న ప్రాంతాల్లో ఈఅక్రమ వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు తెలుస్తుంది.

**కానరాని చర్యలు..** ఎవరైనా వడ్డీవ్యాపారులు, చిట్టీ వ్యాపారులు డబ్బులతో ఉడాయించి నప్పుడు స్పందించే అధికారులు అనధికార దందా కోట్లల్లో నడుపుతున్న వ్యాపారులపై ఉక్కుపాదం మోపాల్సి ఉన్న పోలీసులు పట్టించుకోవడం లేదు. వడ్డీవ్యాపారుల్లో అక్కడక్కడ పోలీసులుకూడా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్యుల నడ్డీ విరుస్తున్న వడ్డీవ్యాపారులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అసలుకు మించి వసూళ్లు..** నగరంలోని చిరువ్యాపారుల నుండి మొదలుకొని ఓస్థాయి ఉద్యోగుల వరకు వడ్డీ వ్యాపారులే అప్పులిస్తున్నారు. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు నగరంలోని మలక్‌పేట్ చెందిన ఓప్రైవేట్ ఉద్యోగి కూతురు మెడిసిన్ చదువుతోంది. ఆమె కళాశాల ఫీజు కట్టేందుకు డబ్బు అవసరం పడగా తన దగ్గర ఉన్న డబ్బు సరిపోకపోవడంతో ఓవడ్డీ వ్యాపారిని ఆశ్రయించి రూ.2లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు వడ్డీ కింద రూ. 20వేలు ముందుగానే తీసుకున్నాడు. తర్వాత ఖాళీ ప్రామిసరి నోటు సంతకం, ఖాళీ చెక్కులు తీసుకున్నాడు. సదరు ఉద్యోగికి నెలజీతం పడగానే అప్పుకు సంబధించి నగదు తీసుకొని మిగతా నగదు అతడికి ఇచ్చేవాడు. నెలజీతం కొంచెం ఆలస్యంగా జమ అయితే అందుకు జరిమానా వసూలు చేసేవాడు. రోజురోజుకు వ్యాపారి ఆగడాలు శ్రుతిమించడంతో ఉద్యోగి పోలీసులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఇన్నో ఉదాహరణలు ఉన్నాయి.

వీటికి తోడు అనధికార చిట్టీల నిర్వహణ వల్ల చిరువ్యాపారులు ఉద్యోగులు మోసపోతున్నారు. కొందరు చిట్టీలు వసూలు చేసి తర్వాత జెండా ఎత్తేస్తున్నారు. గతంలో ఈతరహా సంఘటనలు జరిగినా అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అవగాహన కల్పించక పోవడం తో ప్రజలు మోసపోతునే ఉన్నారు. వాస్తవానికి చిట్టీలు నిర్వహించాలనంటే రిజిస్టర్ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయినా స్థానికంగా బస్తీల్లో ఉండే వారిదగ్గర చిట్టీలు వేయడం వారు ఉడాయించిన తర్వాత బాధపడటం ప్రజల వంతవుతుంది.

## తెలంగాణను 5లక్షలకోట్ల అప్పుల రాష్ట్రంగా కెసిఆర్ మార్చారు

### ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: మహిళల ఆత్మగౌరవం పెంపొందించింది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమేనని ఆ పార్టీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో మహిళలను సత్కరించే కార్యక్రమం ముషీరాబాద్ బిజెపి మహిళామోర్చ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో బిజెపి మహిళామోర్చ కన్వీనర్ మాధవి, దిశ కమిటీ కన్వీనర్ మంగళ, సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి ఉపాధ్యక్షురాలు ప్రఫుల్ పద్మజారెడ్డి, రేవతి, తులసీ, హైమా, సుజాత, మల్లీశ్వరి, కల్పలను సత్కరించారు. గాంధీనగర్, కవాడీగూడ, ముషీరాబాద్ కార్పొరేటర్లు ఎ.పావనీ వినయ్‌కుమార్, రచనశ్రీ, సుప్రియా నవీన్‌గౌడ్, బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బద్రినారాయణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో నినాదంతో అమ్మాయిలు విద్యారంగంలో గొప్పగా రాణించేలా చేయడం జరిగిందని, తన తల్లి కట్టెలతో వంట చేస్తుంటే తల్లులందరికీ బాధలు తప్పించాలని 'పిఎం మోదీ ఉజ్వల పథకం' కింద మహిళలకు గ్యాస్ ఇప్పించడం జరిగిందని, మణీపూర్, సిక్కింలలో పేద మహిళలకు 20లక్షల ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని, ఉత్తర్‌ప్రదేశ్‌లో 3.70లక్షల ఇళ్ళను అక్కడి యోగిఆదిత్యనాథ్ సర్కార్ ఇళ్ళను నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 5లక్షలకోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. మద్యం తెలంగాణ రాష్ట్రంలో ఏరులై పారుతోందని, పిఎం మోదీ దేశ ప్రజల సంక్షేమం పాటుపడుతుంటే తెలంగాణలో సిఎం కెసిఆర్ తన కుటుంబ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజలు మోదీ సంక్షేమపథకాలు చూసి ఆయన చల్లగా ఉండాలని కోరుతుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం మోదీపై దుమ్మెత్తిపోయడం సిగ్గుచేటన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై దుమారం

**నగరంలోని పలుస్టేషన్లలో బిఆర్‌ఎస్ నేతల ఫిర్యాదు**

**బండిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసేందుకు మేయర్ విజయలక్ష్మీ యత్నం**

**అనుమతి ఇవ్వకపోవడంతో రాజ్‌భవన్ ముందు నిరసన**

**పంజాగుట్ట చౌరస్తాలో దానం నాగేందర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన**

**బండిసంజయ్‌పై కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు**

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర దుమారం లేపుతుంది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా పలువురు బిఆర్‌ఎస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. అలాగే ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు అధారంగా ఐపిసి సెక్షన్ 354/ఏ , 504, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే బండి సంజయ్ వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఫిర్యాదు చేసేందుకు జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మీతోపాటు బిఆర్‌ఎస్ మహిళా నేతలు గవర్నర్ తమిళసై అపాయింట్‌మెంట్ కోరారు. బిఆర్‌ఎస్ నేతలకు అపాయింట్‌మెంట్ లేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. రాజ్‌భవన్ ముందు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాజ్‌భవన్ ఎదుట మేయర్, బిఆర్‌ఎస్ మహిళా నేతలు ఆందోళనకు దిగారు. అలాగే నాంపల్లిలోని ఈడీ కార్యాలయం ముందు తలసాని సాయి కిరణ్ ఆధ్వర్యంలో నిరసన తెలపగా ..పంజాగుట్ట చౌరస్తాలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అంబర్‌పేట్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో కాచిగూడలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మదగ్ధం చేశారు. ఈసందర్భంగా బండిసంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఎం కెసిఆర్ జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా ఎదుగుతున్న క్రమాన్ని ఓర్చుకోలేక అడ్డదారిలో వారి కుటుంబసభ్యులను బెదిరిసూనత అణిచివేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.



ఎమ్మెల్యే కాలేరు ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లో బండిసంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

## కోమటిరెడ్డిని పార్టీనుండి బహిష్కరించాలి

**చెరుకు సుధాకర్‌గౌడ్‌ను బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**జాతీయ గౌడ సంఘాల జేఏసీ నాయకుల డిమాండ్**

**నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున దీక్ష**

ధర్నాచౌక్, మార్చి 11, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమనేత, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌గౌడ్‌ను బెదిరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ గౌడ సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. చెరుకు సుధాకర్‌గౌడ్ కుమారుడు డాక్టర్ సుహాస్‌గౌడ్‌కు ఫోన్‌చేసి అసభ్యపదజాలంతో దూషించటమే కాకుండా సుధాకర్‌ను హత్య చేయటానికి తన మనుషులు వందలమంది కార్లలో తిరుగుతున్నారంటూ బెదిరించిన కోమటిరెడ్డిని పార్టీనుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ గౌడ సంఘాల జేఏసీ నేతలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అగ్రకుల అహంకారంతో డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు పార్టీ అంతర్గత వ్యవహారం కాదని, యావత్ గౌడ కులం పై చేసినట్లు తాము భావిస్తున్నామని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షం పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా గౌడ సంఘాల నేతలందరం కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కూడా దీనిపై స్పందించాలని కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రాబోయే ఎన్నికలలో ఆయన ఎక్కడ పోటీ చేసినా గౌడులందరూ పార్టీలకు అతీతంగా ఏకమై ఆయనను ఓడిస్తామని హెచ్చరించారు. డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, వారికి ఎటువంటి హాని జరిగినా పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ గౌడ సంఘాల జేఏసీ నేతలు వంగాల బాలరాజుగౌడ్, ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, వంగ రాములు గౌడ్, పంజాల జైహింద్‌గౌడ్, ఉడుతల బాలకృష్ణగౌడ్, గడ్డమీది అనూరాధ, మమత, జ్యోతి, రంగ రాజుగౌడ్, మద్దెల చంద్రయ్య, కేపిఎల్‌గౌడ్, తాండ సూర్యనారాయణ పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న జాతీయ గౌడ సంఘాల జేఏసీ నేతలు

## బండిపై భగభగలు

**యూసుఫ్‌గూడ..** బిఆర్‌ఎస్ జాగృతి వ్యవస్థాపక రావు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితపై బిజేపి ఎంపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్య లకు అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి ఆధ్వర్యం లో ఎస్‌ఆర్‌నగర్ ఇన్స్పెక్టర్ సైదు లును కలిసి బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ ఇప్పటికైనా శాసన మండలి సభ్యురాలు కవితకు బేషరతుగా క్షమాపన చెప్పి నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయంగా ప్రజలకు సేవలం దిస్తున్న కవితపై బండిసంజయ్ ఒక మహిళ అని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి అహంకారాన్ని తెలుపుతుందన్నారు. బండిసంజయ్ వ్యాఖ్యల వెనుక ఏమున్నదనేది తమకు అర్థమైందని బిఆర్‌ఎస్ వాళ్ళని రెచ్చగొట్టే విధంగా ఆగ్రహావేశాలకు కట్టుకప్పి ఎక్కడైనా సరే ఏదైన గొడవ జరిగితే దానిని సాకుగా చూపించి తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు నశించి పోయాయని రాష్ట్రపతి పాలన పెట్టాలని ఈ కుట్రలో భాగమే అనీ తెలుస్తుందన్నారు. బండి సంజయ్‌పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బిజేపి అధ్యక్షుడు బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి



గవర్నర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరిన టిఆర్‌ఎస్ మహిళా బృందం

**బోరబండ డివిజన్‌లో..** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ హైదరాబాద్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జూబ్లిహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు బోరబండ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ కోఆర్డినేటర్ విజయ్‌సింహ ఆధ్వర్యంలో బండిసంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం బండి సంజయ్‌పై ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, విజయ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు దేవమణిగౌడ్, సరళ, సూర్యకళ, చంద్రకళ, పద్మ, యూసుఫ్, రమేష్‌యాదవ్, మహాలక్ష్మి, వంశీ, ఆనంద్, బాబానాయక్, తదితరులు పాల్గొన్నారు.

**రహ్మాత్‌నగర్ చౌరస్తాలో..** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై తెలంగాణ బిజేపి అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం హైదరాబాద్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అంతకు ముందు బిఆర్‌ఎస్ హైదరాబాద్ అద్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలంటూ జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు మన్సూర్, మహిళా అద్యక్షురాలు ధనూజ, స్రవంతి, రమాదేవి, నాగరాజు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**పేట్‌బషీరాబాద్..** బీఆర్‌ఎస్ కార్యకర్త మెరుగు చిన్నగౌడ్ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌గౌడ్‌పై శనివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బండి సంజయ్ ఒక ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి అరెస్టు చేయకుండా ముద్దు పెట్టుకుంటారా? అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం**

**కెపిహెచ్‌బి కాలనీ..** బిజెపి రాష్ట్ర అధ్య క్షులు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత మీద చేసినటువంటి వ్యాఖ్యలకు నిరసనగా బండి సంజయ్ దిష్టిబొమ్మను టిఆర్‌ఎస్ మహిళా శ్రేణులు తగలబెట్టారు. అనంతరం బండి సంజయ్ మీద గవర్నర్‌కి వినతిపత్రం ఇవ్వడానికి మేయగర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ మోతే శ్రీలత, తోటి కార్పోరేటర్‌లతో కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ మహిళలకి గౌరవం ఇవ్వాల్సింది పోయి ఎమ్మెల్సీ కవిత మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జాతీయ మహిళా కమిషనర్ కు, రాష్ట్ర మహిళా కమీషనర్‌కు అలాగే గవర్నర్‌కు బండి సంజయ్ మీద ఫిర్యాదు చేశారు. అనంతరం సంజయ్ మీద యాక్షన్ తీసుకొని మహిళలమీద గౌరవం ఉండే విధంగా చేయాలని కవితకు, మహిళలకు సంజయ్ క్షమాపణలు చెప్పాల్సిందిగా కోరారు.

**బండి సంజయ్‌పై మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన చార్మినార్ బిఆర్‌ఎస్ నాయకులు**

**చార్మినార్..** ఎమ్మెల్సీ జాగృతి జాతీయ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌పై చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్‌తో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు కలిసి శనివారం మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్‌లోధీ మాట్లాడుతూ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులలో ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆన్‌ఎస్ అధ్యక్షులు మహ్మద్ హామేర్, మహ్మద్ అహ్మదలు పాల్గొన్నారు.

## బేగంపేట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల తనిఖీ



సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

తార్నాక, మార్చి 11 ప్రభాతవార్త: దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ శనివారం నగరంలోని బేగంపేట్, సకింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో రైల్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించి, ప్రయాణికులతో మాట్లాడి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ కౌంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి స్టేషన్‌లోని రాక్‌గార్డెన్‌ను సందర్శించారు. అనంతరం సికింద్రాబాద్ స్టేషన్లలో జరుగుతున్న పునరాభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడారు. రైల్వే స్టేషన్‌కు ఇరువైపుల ఫ్లాట్ ఫాం నెం.1 నుంచి 10 వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పునరాభివృద్ధి ప్రాజెక్టు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. భాహ్య పరిసర ప్రాంతాల్లో తనిఖీ చేసి అధికారులతో చర్చించారు. జీఎంతో పాటు సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎ.కె గుప్తా ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సమాజ హితమే కవిత్వ అభిమతం కావాలి: రమణాచారి



'ముదుఘంటికలు' ఆవిష్కరిస్తున్న డా.కె.వి.రమణాచారి

సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త: సమకాలీన సమస్యల పరిష్కారానికి సమాజ మనుగడ సమాజ హితమే కవిత్వ అభిమతం కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా. కె. వి. రమణాచారి చెప్పారు. శనివారం కిన్నెర ఆర్ట్స్ థియేటర్ సంస్థ ఆధ్వర్యంలో రమణాచారి క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ రచయిత డా.సుధాకర్‌రెడ్డి రచించిన 'ముదుఘంటికలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు కవితలు సమాజ విలువలు ఆత్మీయ బంధాలు స్నేహం అంతరిస్తున్న మానవ విలువల పునరుద్ధరణకు యువత మార్గదర్శకులుగా ఎదిగి దేశ సమగ్రాభివృద్ధికి అంబాసిడర్లుగా నిలవాలని చెప్పారు. పుస్తక ఆవిష్కరణకే పుస్తక అంకితం చేసే నూతన సాహితీ చరిత్రను సృష్టించిన సుధాకర్‌రెడ్డి అభినందనీయుడన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ కార్యదర్శి, మేడ్చల్ జిల్లా అదనపు కార్యదర్శి ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ కవితలో సమాజ పరిష్కారాలు నిండుగా ఉన్న వచన కవిత అని ఊహాకు కవిత రూపం ఇవ్వడంలో సుధాకర్‌రెడ్డి సిద్ధహస్తుడన్నారు. 90 కవితల్లో సమాజం ఎదుర్కొంటున్న సమస్యల చిత్రణ బహు ప్రశంసనీయమన్నారు. డా.మధుగంటి సుజాతరెడ్డి మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి రచనలు వ్యక్తి సంస్కరణ స్నేహం కార్యదక్షత అవినీతి వ్యతిరేకత మనిషిలో మాయమవుతున్న మనిషి తనంపట్ల యువత మేలుకో దేశ భవిష్యత్తుకు పూనుకో అన్న కవిత సామాజిక చైతన్యానికి ప్రతీక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధా కర్‌రెడ్డి, సంస్థ కార్య దర్శి మద్దలి రఘురాం, నేదునూరి కనకయ్య, పాకాటి రాంరెడ్డి, తగిలి మహేశ్వరి, ప్రభాకర్‌రెడ్డి, దాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



కోకపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి రీచా పన్నయ్

## సీఎం సహాయనిధి వరం: ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్



మెహిదీపట్నం, మార్చి 11, ప్రభాతవార్త : పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి వరంలా మారిందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకి మెరాజ్‌కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్వాన్ నియోజవకర్గంలోని అనేక మంది నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి ద్వార లబ్ధిదారులను ఆదుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ.1.52వేలు మంజూరు కావడంతో వారికి అందించడం జరిగిందన్నారు.

## నేడు తాళ్లగడ్డలో 'మల్లన్న భ్రమరాంబ గొల్లకేతమ్మ' కల్యాణం

హైదరాబాద్ మార్చి 11, ప్రభాతవార్త : కార్వాన్ తాళ్లగడ్డలో కొలువు తీరిని మల్లన్న భ్రమరాంబ గొల్లకేతమ్మ కళ్యాణం ఆదివారం జరగనుంది.. కాగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఈవార్షికోత్స ఈవేడుకలో భాగంగా శుక్రవారం శ్రీ మహా గణపతి పూజ, పుణ్యహవాచనం, అఖండ దీపారాధన, శని వారం మహాగణపతి పూజ, పుణ్యహవాచనం, యోగిని, వాస్తు, నవగ్రహ, సర్వతోభద్ర మండప మహా న్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బ్రహ్మ కలష స్థాపన, అగ్నిప్రతిష్ట, స్థాపిక దేవాతా మూల మంత్ర హవనం, ద్వాదశ కలశనది స్నపనము, కుంభా భిషేకం, చండీహోం నిర్వహించారు. అలాగే ఆది వారం ఉదయం 10.05ని.లకు మల్లన్న కళ్యాణం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7గంటలకు స్వామి వారి పల్లకి సేవ జరనున్నట్లు వేదపండితులు అవధూత శర్మ, వై.హారిహార శర్మ, జె. చంద్రశేఖర స్వామి తెలిపారు. ఈపల్లకి సేవ ఊరేగింపు దేవాలయం నుంచి మార్కండేయ నగర్,. తాళ్ల గడ్డ, భగవాన్ దాస్ బాగ్, అన్నపూర్ణగుడి నుంచి





మహాచండీ హోమంలో పాల్గొన్న భక్తులు

స్వామి సన్నిధానం వరకు జరగనున్నట్లు తెలిపారు. కావున ఈకార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున హాజరు కావాలని ఛీఫ్ అడ్వైయిజర్ వాసుదేవయాదవ్, తాళ్లగడ్డ ప్రెసిడెంట్ ఎ. రాజగోపాల్, సెక్రటరీ దుర్గాదాస్, కోశాధికారి హనుమంతుతో పాటు సాతెల్లి శంకర్‌యాదవ్, సుశీల్‌కుమార్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు.

## అంబర్‌పేట దేవాలయాలకు పునర్వైభవం తీసుకొస్తా: చింతల శ్రీనివాస్‌ముదిరాజ్

హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితికి జరుగుతున్న ఎన్నికల్లో చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ప్యానల్ సభ్యులు శనివారం అంబర్‌పేటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బురుజుగల్లి, వడ్లబస్తీ, పోచమ్మగుడి, కురుమబస్తీలలో ఉనన ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా బురుజుగల్లి లోని పురాతన హనుమాన్ టెంపుల్ శిథిలావస్థకు చేరుకుందని బస్తీవాసులు శ్రీనివాస్‌ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఆయన మాట్లాడుతూ తన ప్యానల్‌ను గెలిపిస్తే బురుజుగల్లిలోని హనుమాన్ టెంపుల్‌తో పాటు అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి పరిధిలోని అన్ని ఆలయాలకు పునర్వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌ముదిరాజ్ ఫ్యానల్ ఉపాధ్యక్షుడు బింది మన్‌మోహన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కెంచె చంద్రశేఖర్, కార్యదర్శి ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శి సంజీవ్‌చారి, కోశాధికారి కూన అశోక్‌కుమార్‌తో పాటు నాయకులు వేణుగోపాల్, దామోదరచారి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న చింతల శ్రీనివాస్‌ముదిరాజ్

## కవితపై బండి సంజయ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద**



ఎమ్మెల్సీ కవితపై బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అనుచిత వాఖ్యలకు నిరసనగా ఐడిపిఎల్ చౌరస్తావద్ద శనివారం భారీ ఆందోళన నిర్వహించి, బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, టిఆర్‌ఎస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త : కల్వకుంట్ల కవితపై తెలంగాణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శని వారం భారత రాష్ట్ర సమితి శాసనస భ్యులు కె.పి.వివేకానంద్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐడిపిఎల్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలి వచ్చి బండి సంయ్‌కుమార్ దిష్టిబొమ్మను దగ్ధంచేసి చెప్పులతో కొట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి, మాజీ మైనార్టీసెల్ నాయకులు మక్బ్యాద్‌అలీ, కౌన్సిలరు ఇందుకూరి సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, మహిళా సమాఖ్య నాయకురాలు పద్మ, టిఆర్ఎస్ యువజన నాయకులు షేక్ ఆబెద్ , డివిజన్ అధ్యక్షులు పుప్పాల బాస్కర్, ప్రభాకర్‌గుప్తాలతోపాటు భారీ ఎత్తున మున్సిపల్ నాయకులు, మహిళలు భారీసంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ బండిసంజయ్ పిచ్చిపిచ్చిగా మాట్లాడితే తెలంగాణలో తిరగనిచ్చేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండిసంజయ్ ముఖ్య ఉద్దేశమని ఆయన విమర్శించారు. తెలంగాణలో భారతీయ జనతాపార్టీకి ఆదరణ తగ్గుతున్నందునే కుట్రలకు తెరలేపారని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ ఖాదర్, చెట్ల వెంకటేశ్, నదీమ్‌రాయ్, బండారు వరప్రసాద్‌గుప్తా, మక్సూద్‌అలీ, సిద్ధిఖ్, ఫిరోజ్, ఏర్వ శంకరయ్య, కటకం జయరాం తదిరులు పాల్గొన్నారు.

## వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో క్రీడల పోటీలు ప్రారంభం



క్రీడలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిధులు

నిజాంపేట్, మార్చి11 ప్రభాతవార్త: వీఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 4వ అఖిల భారత దక్షిణ ప్రాదేశిక పాలిటెక్నిక్ కళాశాలల క్రీడల పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు పుల్లయ్య,తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా బోర్డు కార్యదర్శి శ్రీనాథ్ ముఖ్య అతిధులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 600మంది పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు పుల్లయ్య, శ్రీనాథ్ ప్రసంగిస్తూ వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదాయమని, ఈ క్రీడలు నిర్వహిస్తున్న వీఎన్ఆర్‌వీజేఐఈటీ యాజమాన్యాన్ని అభినందిచారు. క్రీడలు దేహధారుధ్యానికి, మానిసిక ఉల్లాసానికి ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు చదువులో వెనకబడడం అనేది కేవలం అపోహ మాత్రమేనని, క్రీడలు, యోగా వంటి శారీరక శ్రమతో కూడిన అభ్యాసాలతో విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలిగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధా న అధ్యాపకుడు డా.సి.డి.నాయుడు, డా.బి.చెన్నకేశవరావు, గిరిబాబు, స్వామి, అరుంధతి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.శ్రీరామ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకం బృహత్తర కావ్యం

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణా చారి**



అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకాన్ని అందజేస్తున్న ట్రస్టు అధ్యక్షులు జి.అరవింద్ గౌడ్

చాంద్రాయణగుట్ట, మార్చి 11 ప్రభాతవార్త : అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకం బృహత్తర కావ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణా చారి అభివర్ణించారు. శ్రీ మహంకాళి మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్‌లు శనివారం రమణా చారిని రెడ్‌హిల్స్‌లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమణా చారి మాట్లాడుతూ తెలంగాణ చారిత్రక నేపథ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నమైన ఉత్సవం బోనాలు అని అన్నారు. అలాంటి బోనాలను పురష్కరించుకొని తెలంగాణ ప్రజల ఇలవేల్పు లాల్‌దర్వాజ సింహవాహణి మహంకాళి అమ్మవారికి కవితల సంకలనంలో అక్షరాలతో నైవేద్యం తయారు చేయడం చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. పుస్తక సంకలన కర్త బండి ఉషకు పుస్తకం కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు గౌని మహేష్ గౌడ్ అభినందీయులని ఆయన అన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలి

**కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్**





కాచిబౌలి బస్తీలో వాటర్ కూలర్ ను ప్రారంభించిన కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట మార్చి 11,ప్రభాతవార్త :స్వచ్ఛంద సంస్థలు,దాతలు సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తూ పాలు పంచుకోవాలని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ పిలుపు నిచ్చారు.శనివారం డివిజన్ పరిధి లోని కాచిబౌలి బస్తీలో బస్తీ వాసుల దాహం తీరే ం్దుకు జేసీఐ ఆధ్వర ్యంలో వాటర్ కూలర్ ను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చీరె సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఇలా సేవా కార్యక్ర మాల్లో పాలు పంచుకోవాలన్నారు.బస్తీలో వాటర్ కూలర్ ఏర్పాటు చేసిన జేసీఐ సంస్థ ప్రతినిధులను కార్పోరేటర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జేఎఫ్ఎస్ జితేందర్‌జైన్,జేఎఫ్‌పి విధి గుప్తా,జేసీ రుబినీ మధాని,జేసీ సందీప్ సర్దా,ఆన్ జాన్ ఎడ్విన్,సత్య ప్రసన్న,బినితా మిట్టల్,శశాంక్ మేకల పాల్గొన్నారు.

## మహిళలు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

**డిసి అలివేలు మంగతాయారు**

చాంద్రాయణగుట్ట, మార్చి 11 ప్రభాతవార్త : మహిళలు రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సంతోష్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అలివేలు మంగతాయారు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జీహెచ్ఎంసి చార్మినార్ జోన్ ఆధ్వర్యంలో శనివారం చాంద్రాయణగుట్ట గ్రేస్ ఫంక్షన్‌హాల్‌లో జోనల్ కమిషనర్ నామా స్రామాట్ అశోక్ పర్యవేక్షణలో మహిళా సాధికారత అనే అంశంపై సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్రామాట్ అశోక్ మాట్లాడుతూ తమ వ్యక్తిగత ప్రతిభతో అన్ని రంగాల్లో మెరుగైన ఫలితాలతో మహిళా సాధికారత సాధించాలని అన్నారు. దేశానికి ఉత్తమ సేవలంధించిన మహిళా ప్రముఖులనఉ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాల్సి న అవసరం ఉందని తెలిపారు. అనంతరం పలు రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో యూబిడి డిప్యూటి డైరెక్టర్ అమీనా బేగం, ఐసీడిఎస్ చార్మినార్ ప్రాజెక్టు సిడిపిఓ జోత్స్న, ప్రముఖ మహిళా ఎన్‌జిఓ సంస్థల ప్రతినిధులు సదాలక్ష్మి, వీరమణి, విజయశ్రీ, యాకుత్‌పురా యూపిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ఆయేషా, చార్మినార్ జోన్ డిప్యూటి కమిషనర్‌లు రిచా గుప్తా, సూర్య కుమార్, రాజేందర్ రెడ్డి, యూసీడి డిపిఓలు రత్నమ్మ, భాస్కర్, రాకేషన, రాధారాణి పాల్గొన్నారు.

## అంజనేయ స్వామికి కిలో వెండి బహుకరణ



అన్నానగర్ అంజనేయ స్వామికి కిలో వెండిని బహుకరిస్తున్న మన్నె క్రిశాంక్

కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అన్నా నగర్‌లో ప్రసిద్ధిగాంచిన వీరాంజనేయ స్వామి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ శనివారం అంజనేయ స్వామికి కిలో వెండి కవచమును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు యాదగిరి, మురళీ, సున్నం పాండు, మోని, రఘు, బాబురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రగతి పథంలో ముందుకు నడవాలి : రామక్రిష్ణ

కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త: మహిళలు ప్రగతి పథంలో ముందుకు రావాలనికంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. శనివారం 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు జె.అనురాధ, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ప్లే స్కూల్ చిన్నారిని చితకబాదిన టీచర్

అల్వాల్, మార్చి 10 ప్రభాతవార్త: ప్లే స్కూల్ విద్యార్థినిని చితకబాదిన టీచర్‌పై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట నకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధం గా ఉన్నాయి. సుభాష్‌నగర్ మానస సరోవర్ సమీపంలోని ట్రైమ్స్ ప్లేస్కూల్‌లో రుతిక(4) చదువుతోంది. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయుడు కళ్యాణ్ చిన్నారి కాళ్ళు వీపు మీద విచక్షణారహితంగా కొట్టాడు. విషయాన్ని గమనించిన విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీచర్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సూరారం డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడో



గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి

పేట్‌బషీరాబాద్, మార్చి11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీ నగర్, న్యూ షాపూర్‌నగర్‌లలో జెండా ఎగురవేసి హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ అధికార ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ స్టిక్కర్‌ను గోడలకు అతికించి కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్,బీజేపి పార్టీల మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించి రాబోయే ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పాపనాశి ఆలయానికి నాగదేవత విగ్రహం అందజేసిన వద్దేపల్లి రాజేశ్వరరావు



రాజేశ్వరరావును శాలువాతో సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 11, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట అంజన్న నగర్‌లో పాపనాశి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ధ్వజస్తంభం ప్రతిస్థాపన ఘనంగా జరిగింది. అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజర్ కమిటీ మెంబర్, బిజెపి సీనియర్ నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వద్దేపల్లికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. గుడి పునరుద్ధరణ కోసం వద్దేపల్లి నాగదేవత విగ్రహాన్ని ప్రత్యేకంగా రూపొందించి, ఆలయానికి బహూకరించారు. అదేవిధంగా ఆలయానికి ధ్వజస్తంభాన్ని తుమ్మ మనోజ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, సప్పిడి జగన్, శ్రీను, వినోద్‌కుమార్, మనోజ్, వెంకటేష్, శైలేష్, మనోజ్ దర్శన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోవి ఆధ్వర్యంలో ఘనంగా ఉమెన్స్‌డే వేడుకలు



హైదరాబాద్, మార్చి 11,ప్రభా తవార్త: కాన్ఫ డరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా (కోవి) ఆధ్వర్యంలో శనివారం ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో నిర్వహించిన ఈవేడుకలను తెలంగాణ చాంప్టర్ ప్రెసిడెంట్ జ్యోత్న్న ప్రారంభించగా వైస్ ప్రెసిడెంట్ చేతన్‌జైన్ కోవి గురించి వివరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాబార్డు సిజిఎం చింతల సుశీల, ప్రియాంక కోప్లి, కె.అనిల్‌కుమార్, డాక్టర్ స్వప్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులకు బిజినెస్ స్టాటప్స్ ఆలోచనపై పోటీలు నిర్వహించి మెరుగైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు.

## ప్రతి మహిళా ఝాన్సీ లక్ష్మీబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త: ప్రతి మహిళా తనపై జరిగే దాడులు, వివక్షతకు వ్యతిరేకంగా వీరనారి ఝాన్సీలక్ష్మీబాయిని స్ఫూర్తిగా తీసుకుని ఎదిరించాలని రంగారెడ్డి జిల్లా సినియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవ సంస్థ కార్యదర్శి శ్రీదేవి పిలుపునిచ్చారు. భారత్ ఆర్ట్స్ అకాడెమీ, ఎబిసి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా సంగీత, నృత్య కార్యక్రమం, ఝాన్సీ లక్ష్మీబాయి పురస్కార ప్రదానోత్సవం జరిగింది. సంగీత గురువులు నవ్య, వర్ష, రజని, విష్ణుప్రియ, నాట్య గురువులుస్నేహాశర్మ, జ్యోతి తదితర శిష్య బృందం సంగీత నాట్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరింపజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశ కార్యక్రమానికి భారత్ వరల్డ్ రికార్డ్స్ ఛైర్మన్ లయన్ కె.వి.రమణారావు అధ్యక్షత వహించగా శ్రీదేవితోపాటు విఖ్యాత నాట్య గురువు పుమర్తి రామలింగ శాస్త్రీ, నటుడు జె.ఎల్.శ్రీనివాస్, శ్రీదేవిదేశాయి, మేఘన, పద్మమ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన మహిళలకు ఝాన్సీలక్ష్మీబాయి పురస్కారం, నర్తకులకు మయూరి రత్న, సిద్దేంద్ర నర్తన, నాట్య చూడామణి, సంగీత కళాకారులకు గాన రసమ యి పురస్కారాలు బహుకరించారు.లలితారావు కార్యక్రమా న్ని పర్యవేక్షించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, మార్చి11 ప్రభాతవార్త: జీడిమెట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఆటోస్టాండ్, భాగ్యలక్ష్మీ, ఠాగూర్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ఫీడర్ల పరిధిలోని భాగ్యలక్ష్మీ కాలనీ, అయోధ్యనగర్, ఆటోస్టాండ్, లాస్ట్ బస్టాప్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్, మార్చి11 ప్రభాతవార్త:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నిజాంపేట్ హనుమాన్ ఆలయం బస్టాప్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం బీజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. క్షమాపణ చెప్పకపోతే బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలతో బండి సంజయ్ ఇంటిని ముట్ట డిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణ యయాదవ్, గాజుల సుజాత, చిట్ల దివాకర్, రవికిరణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు టిఆర్ఎస్ సర్కారు పెద్దపీట వేస్తుంది

**బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్స వేడుకల్లో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, మార్చి 11 ప్రభాతవార్త : మహిళలు ఆర్థిక స్వావలాంభన సాధించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలను సన్మానించి పుష్పగుచ్ఛాలిచ్చి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలకు మేయర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవింపబడుతారో అక్కడ చేపట్టిన పనుల్లో విజయం లభిస్తుందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అటెండర్ స్థాయి నుంచి అంతరిక్షం దాకా అన్ని రంగాలలో మగవారితో సమానంగా రాణిస్తున్నారన్నారు. మగవారికంటే మగువలకు అప్పగించిన పనులే ఎక్కువ శాతం ఫలవంతం అవుతుండడం, వారిలో ఉన్న పనులపై ఉన్న అంకిత భావమే కారణమన్నారు. ఇప్పుడిప్పుడే మహిళలు రాజకీయాలలో సైతం సగభాగం కోసం గొంతెత్తుతున్నారని, 33.శాతం మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ కవిత ఏకంగా ఢిల్లీలోనే ధర్నా చేయడం గర్వంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ సైతం మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం మెప్మా ఆధ్వర్యంలో జరుగుతున్న కృషి అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి శ్రీలత, మహిళా సంఘాల అధ్యక్షురాలు మధుమతి, సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కవిత లిక్కర్ కేసును ప్రభుత్వం నిస్సిగ్గుగా వెనుకేసుకు రావడం సిగ్గుచేటు



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త: అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీని కూడా నిలువెత్తు అవినీతిలో ముంచిన ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసును రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధిని నిస్సిగ్గుగా వెనుకేసుకురావడాన్ని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. యధా రాజా తథా ప్రజా అన్నట్లుగా తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని లిక్కర్ మయం చేసి అధికారికంగా ఏటా 40 నుంచి 50 వేల కోట్ల పాలసీలను స్వార్ధ వ్యాపారం చేయడం ద్వారా అనధికారికంగా 20 వేల కోట్లు అక్రమార్జన చేస్తూ తెలంగాణ దిగువ మధ్యతరగతి కుటుంబాలకు శాపంగా మార్చింది రాజు కుటుంబమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. శనివారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 కోట్లు ముడుపుల ఈ కేసుతోపాటు సంపాదించిన పద్ధతులు ప్రభుత్వాన్ని వినియోగించుకుని డబ్బులు తలరించిన పద్ధతులతో పాటు రాష్ట్రమంతా కొన్ని వందల ఎకరాల భూ సంపద పొగు చేసి డబ్బులు సంపాదించిన పద్ధతులపై ఈడితోపాటు సిబిఐ కూడా విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఇందిరాగాంధీ నుంచి సోనియాగాంధీ వరకు లాలుప్రసాద్‌యాదవ్ నుంచి కనిమొళి నేతల విచారణలో అందరూ ఒక్కటేనన్న విషయాన్ని సిఎం కెసిర్ ప్రభుత్వం గుర్తించాలని ఆయన సూచించారు. దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను టార్గెట్ చేయడంలో ప్రధాని మోదీ ప్రభుత్వం, కెసిఆర్ ప్రభుత్వం విధానాలు వేర్వేరు కాదని చెప్పారు. నోటుకు ఓటు కేసులో టిడిపి అధినేత ఎన్.చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలకు కెసిఆర్ తన సొంత పత్రికలో ప్రచారం చేసుకున్నారని, అలాగే బిజెపి కూడా తన సొంత ఛానల్‌లో ప్రచారం చేసుకున్నదని, బిజెపి, బిఆర్ఎస్ వేర్వేరు కాదన్నారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఉద్యమ ఫలాలను ఆ పాత్ర వైభవం అనుభవిస్తున్న ఆయనకు అనే అర్హత ఎక్కడదని ప్రశ్నించారు. దేశంలోనే అతి భయంకరమైన అవినీతి కేంద్రంగా రాష్ట్రాన్ని మరిచిన ఈ ప్రభుత్వాన్ని అవినీతి ఆరోపణలు నిజాయితిగా ఎదుర్కోనాలని అడ్డదారుల కుట్రలు, మంద బలం, ధనబలం, ద్వారా అడ్డుకోజాలరని ఆయన హితువు పలికారు.

## 19వ శతాబ్దంలో రొమ్ములపై పన్నులకు వ్యతిరేకంగా రూపొందించిన చిత్రమే 'పులి'

సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త: అగ్రవర్ణ అహంకార అశాస్త్రీయ విధానానికి నిరసనగా విప్లవాత్మకమైన సాంస్కృతిక ఉద్యమం నిర్వహించిన నంగేళి, వారి చిత్ర హింసలను తట్టుకోలేక ఆఖరికి తన రొమ్ములను పన్ను రూపంలో చెల్లించి వీరమరణం పొందిన వీరనారి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన గొప్ప విప్లవాత్మక చిత్రం 'పులి' అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం నాడిక్కడ పులి చిత్రంపై జరిగిన సమీక్షలో సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు పోకల కిరణ్‌కుమార్, భారతీయ ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గోల్లపలి దయానందరావు, అంబేద్కర్ నేషనల్ సేన అధ్యక్షుడు శివరాం మల్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిబాబు, భానుప్రసాద్, బండారు శైలజ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. పులి ఒక అద్భుతమైన సినిమా అని రొమ్ములపై పన్నులకు వ్యతిరేకంగా 19వ శతాబ్ధంలో కేరళ రాష్ట్రంలో దోపిడీ అగ్రవర్ణ బ్రాహ్మణ మనువాద రాజులు ఎస్సీ, ఎస్టీ మహిళలను మోకాళ్ళపైకి గుడ్డ కప్పుకుని రొమ్ములపై గుడ్డ కప్పుకోకుండా దుర్మార్గమైన అశాస్త్రీయమైన విధానానికి పాల్పడినందుకు నిరసనగా విప్లవాత్మకమైన సాంస్కృతిక ఉద్యమాన్ని నంగేళి నిర్వహించిందన్నారు. ఈ సినిమాలో చారిత్రాత్మకమైన దేవాలయం అనంత పద్మనాభ స్వామి మందిరంలో గల వజ్ర వైడూర్యాలను దొంగిలించిన వారిని పట్టుకున్న వేలాయుధం అని పోరాట యోధుని యొక్క చరిత్ర వీరత్వాన్ని తెరకెక్కించిన పులి సినిమా ప్రపంచవ్యాప్తంగా తెలుగులో విడుదల అయిన సందర్భాని న్న పురస్కరించుకుని ఈ సమావేశం నిర్వహించామన్నారు.ప్రతి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలతోపాటు అభ్యుదయ వాదులందరూ ఈ సినిమాను చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



సికింద్రాబాద్, మార్చి 11 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ బీఆర్ఎస్ సికింద్రాబాద్ నేతలు చిలకలగూడ చౌరస్తా వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యాక్రమాన్ని చేపట్టినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్‌లు సామలహేమ, లింగాని ప్రసన్నలక్ష్మీ, కందిశైలజ ఇతర నేతలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పథకం ద్వారా అభివృద్ధి చెందాలి : జంపనప్రతాప్



1వ వార్డు బాపూజీ నగర్‌లో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త: విద్యావంతులైన యువకులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పథకం ద్వారా యూనిట్‌ను ఏర్పాటు చేసుకొని మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. బాపూజీ నగర్‌కు చెందిన నరేశ్ గౌడ్ జంపనప్రతాప్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు.

## మహిళలను ఇంటికే పరిమితం చేయకూడదు



మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలను సత్కరిస్తున్న మహిళా నేతలు

ధర్నాచౌక్, మార్చి 11, ప్రభాతవార్త: మహిళలను కేవలం ఇంటికే పరిమితం చేయకుండా వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గ్రేటర్ హైదరాబాద్ మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు డాక్టర్ కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ అన్నారు. శనివారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని తెలగ, బలిజ, కాపు సంఘం కార్యాలయంలో మహిళాదినోత్సవ వేడుకలు కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరుకాపు మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో రాణించినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మహిళా సాధికారత సాధించినప్పుడే మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతారని అన్నారు. కేవలం మహిళా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి రోజూ మహిళలను గౌరవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ జాయింట్ కలెక్టర్ టీఎస్‌పీఎస్‌సీ సభ్యురాలు కోట్ల అరుణాకుమారి, మహిళా నేతలు సుజాత, జి.రజని, అనంతు సుజాత, నాగమణి, అన్నపూర్ణ, స్వరూపరాణి, శ్రీలత, మంగమ్మ, తోకల సుధారాణి, అర్చన, పద్మజ పాల్గొన్నారు.



హిమాయత్‌నగర్‌లో యువతేజం ట్రస్ట్ అండ్ కలాం విజన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సత్కారం పొందిన డాక్టర్ శైలజా, అంజనీకుమారి, శివనాగమల్లీశ్వరి, రాధకుసుమ, ఆలపాటి, స్వాతి, కరీముల్ల తదితరులు

## ప్రపంచంలోనే అతిపెద్ద బీమా పథకం 'ఆయుష్మాన్‌భారత్'



కార్డులను పంపిణీ చేస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అతిపెద్దబీమాపథకం ఆరోగ్య సంజీవని 'ఆయుష్మాన్ భారత్' అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ స్ట్రీట్ నెంబరు 7 లో శనివారం అయుష్మాన్‌భారత్ ఆరోగ్య బీమా హెల్త్‌కార్డుల నమోదు, లబ్ధిదారులకు హెల్త్‌కార్డు ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్, ఓబీసీమోర్చ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎం.ఉమేశ్, బిజెపి నేతలు సురేందర్, శివకుమార్, బిజెవైఎం కార్యకర్తలు రఘుయాదవ్, స్థానికులు భాగ్య, సునీత, లక్ష్మమ్మ, అంజయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం సహకరిస్తుంది

అడ్డగుట్ట, మార్చి 11 ప్రభాతవార్త: మహిళలు అన్నిరం గాల్లో రాణించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం 3వ వార్డు మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## పేదలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి




కె.జె. ఆర్.గార్డెన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి, థామస్ తదితరులు

అడ్డగుట్ట, మార్చి 11 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పి.జె.ఎస్. పాల్ పౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ కె.జె. ఆర్.గార్డెన్‌లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోషల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.జె.స్టెఫిన్‌పాల్, జనరల్ మేనేజర్ థామస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో గుండె, చెవి, ముక్కు, గొంతు, చర్మం, చిన్నపిల్లలు, గైనిక్, డెంటల్ వంటి వివిధ విభాగాల వైద్య నిపుణుల చేత రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## పీపుల్స్ ప్లాజాలో జాతీయ చేనేత వస్త్రప్రదర్శన

ప్రారంభించిన తెలంగాణ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ డైరెక్టర్ వెంకటేశ్



ప్రదర్శనను ప్రారంభిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్

హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త: హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో శనివారం జాతీయ చేనేత వస్త్రప్రదర్శన ప్రారంభమైంది. కేంద్రప్రభుత్వం సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఈ ప్రదర్శనను తెలంగాణ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ డైరెక్టర్ వెంకటేశ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను ధరించాలని, వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించి చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చేనేత రంగాన్ని పరిరక్షించి అభివృద్ధి చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్పత్తులపై 20శాతం నుంచి 30శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 14రోజులపాటు నిర్వహించే ఈప్రదర్శనలో తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హరియాణా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులతోపాటు పోచంపల్లి, గద్వాల,నారాయణ పేట, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రాస్‌కు చెందిన ఉత్పత్తులను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలో నిరసన ర్యాలీ



సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం కూకట్‌పల్లిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, టిఎస్ టిఎస్ చైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వై జంక్షన్ నుండి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ అనంతరం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ అనే గౌరవం లేకుండా ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## కాలుజారిపడి గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

కెపిహెచ్‌బికాలనీ, మార్చి 11, ప్రభాతవార్త : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్ సమీపంలో డ్రైనేజీ పైపులైన్ తవ్వకాల్లో భాగంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఓ వృద్ధురాలు కాలుజారి పడి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బికాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హైదర్‌నగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మమ్మ (60) వృద్ధురాలు డ్రైనేజీ పైపులైన్ కోసం తవ్విన కాలువలో జారిపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మృతికి కారణమైన కాంట్రాక్టర్లను స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యేలు న్యాయం చేయాలంటూ సభ్యుల ఆందోళనకు దిగారు.

## రేపు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్స్ జేఏసీ సమావేశం

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్లు ఎదుర్కుంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈనెల 13న జేఏసీ సమావేశం నిర్వహించనున్నట్లు టిఎస్ఎస్పిడిసిఎల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ పాదనంది భాస్కర్ ఒప్రకటనలో తెలిపారు. మింట్‌కాంపౌండ్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిలో ఉదయం 11గంటలకు జేఏసీ సమావేశం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఆర్ రేట్లు పెంపు,పెండింగ్ బిల్స్ వంటి అంశాలపై చర్చించి సిఎండీని దృష్టికి తీసుకెళ్తామని ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్లు పెద్దఎత్తున పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూలర్ గోదాంలో అగ్నిప్రమాదం

చార్మినార్, మార్చి 11 ప్రభాతవార్త : పాతబస్తీ అన్సారిరోడ్డులోని మీరాలం చెరువు వద్ద ఉన్న ఓ కూలర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన శనివారం కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. పాతబస్తీకి చెందిన మహ్మద్ మజర్ ఖాన్‌కు అన్సారిరోడ్డు ప్రాంతంలో కూలర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ గోదాం ఉంది.శనివారం గోదాంలో వెల్డింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు కూలర్లు కోసం ఉపయోగించే గడ్డిని అంటుకుని అగ్ని ప్రమాదం సంభవించింది.ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పివేశాయి.కాగా గోదాం యజమాని ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.ఈ కేసును కాలాపత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖాదీని ప్రోత్సహించడమంటే మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడమే

మాజీ స్పీకర్ మధుసూధనాచారి

బేగంపేట మార్చి 11,ప్రభాతవార్త : ఖాదీని ప్రోత్సహించడమంటే మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకోవడమేనని మాజీ స్పీకర్ మధుసూధనాచారి అన్నారు.వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో బేగంపేట బ్రాహ్మణవాడీలోని స్వామి రామానందతీర్థలో ఈ నెల 31వరకు కొనసాగే ఖాదీ గ్రామోద్యోగ్ వస్త్రప్రదర్శనను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచిన ఖాదీ వస్త్రాలను ఆయన ఆసక్తిగా తిలకించారు.అనంతరం వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ చైర్ పర్సన్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధుసూధనా చారి మాట్లాడుతూ ప్రకృతికి అనుగుణంగా దుస్తులను తయారు చేయడం గొప్ప కళగా అభివర్ణించారు. చీరాంబరాలను అగ్గిపెట్టెల్లో ఎగుమతి చేసిన కళా నైపుణ్యం మన సొంతం అన్నారు.స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన బ్రాండ్లు అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని, అందుకోసం మరింతగా కళానైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు ప్రభుత్వాలు కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఖాదీ కళాకారులకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందేలా చూస్తానన్నారు. భవిష్యత్ తరాలకు భారతీయ ఖాదీ గొప్పతనాన్ని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి,దయానంద్, స్వామి రామానందతీర్థ మెమోరియల్ కమిటీ ఫౌండర్ ఛైర్మన్ పీవీ ప్రభాకరరావు,వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి,శశిరంజన్,సంజీవరావు,సురభి రెనవబుల్ ఎనర్జీ డైరక్టర్ శేఖర్ మారంరాజు,బీఆర్ఎస్ నాయకురాలు చెక్కల కాంచన ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యను వెంటనే బర్తరఫ్ చేయాలి

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టి. రాజయ్య మహిళా ప్రజాప్రతినిధి పట్ల లైంగికంగా వేధించడాన్ని నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు రాజయ్య దిష్టిబొమ్మ దగ్ధంచేసే కార్యక్రమం శనివారం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ, సికింద్రాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుస్తకాల కవిత, హైదరాబాద్ అధ్యక్షురాలు తైసీన్ సుల్తానా, దేవీ, లక్ష్మీ, రోజి తదితరులతో పాటు పెద్దసంఖ్యలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం పద్మ లైంగికంగా వేధింపులకు గురైన జనగాం మండలం జానకీపురం సర్పంచ్ నవ్యతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకుని ప్రసంగించారు. తను చెప్పిన విధంగా చేయకపోతే గ్రామానికి వచ్చిన నిధులను ఇవ్వనంటూ సర్పంచ్‌ను మానసికంగా ఎమ్మెల్యే దుర్భాషలాడుతూ అనేక ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ నేతలు కూడా రాజయ్యకు మద్దతు తెలుపడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్‌పై లంగిక వేధింపులకు పాల్పడిన ఎమ్మెల్యే రాజయ్యను పదవి నుంచి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేసి పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులపై ఎమ్మెల్యే ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని, మహిళాలోకానికి బేషరతుగా ఎమ్మెల్సీ కవితతో పాటు మహిళామంత్రులు,మహిళా ఎమ్మెల్యేలు నవ్యకు క్షమాపణలు చెప్పాలని, లేకుండా తెలంగాణ మహిళలందరు రోడ్లపైకి వచ్చి చీపుర్లు, చాటలతో బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులను తరిమితరిమి కొడతారని నీలం పద్మ హెచ్చరించారు.

## వైభవంగా షిర్డీ సాయిబాబా దేవాలయ 13వవార్షికోత్సవం



వివేకానందనగర్ కాలనీలో శ్రీషిర్డి సాయిబాబా దేవాలయంలో వార్షికోత్సవ వేడుకల్లో క్షీరాభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ శ్రీనువాస్

యూసుఫ్‌గూడ, మార్చి 11, ప్రభాతవార్త : వివేకానంద నగర్ కాలనీలోని షిర్డి సాయిబాబా దేవాలయం 13వవార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. షిర్డి సాయిబాబా దేవాలయం సుజాత శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని షిర్డి సాయిబాబాకు పూజలు నిర్వహించారు. సాయిబాబాకు అభిషేకాలతో పాటు క్షీరాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

## యాకుత్‌పులో హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

యాకుత్‌పుర,మార్చి 11 ప్రభాతవార్త : యాకుత్‌పుర నియోజకవర్గం బడాబజార్‌లో శనివారం హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో మాజీమంత్రి,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పుష్పలీల హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ కాంటెస్ట్ ఎంపి మహ్మద్ ఫిరోజ్ ఖాన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్,టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబ్ షరీఫ్,డబీర్‌పుర డివిజన్ కాంటెస్ట్ మీర్ హైదర్ అలీతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## బండిసంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్




ముషీరాబాద్ సీఐకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, మార్చి 11, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలసి ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఉండి మహిళా నేతపై ఇటువంటి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ అధిష్టానం కూడా బండిసంజయ్ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు వై.శ్రీనివాస్, శివముదిరాజ్, ముచ్చుకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి : శ్రీగణేష్



6వ వార్డులో మహిళలకు బహుమతులు ప్రధానం చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త: మహిళలు నేటి సమాజంలో అని న్రంగాల్లో ముందంజలో ఎదగాలని శ్రీగణేష్ పౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం 6వ వార్డు సీతారామ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.మహిళలు వంటింటికె పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల ఆటపాటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికి ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.

## తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి: ప్రొఫెసర్ జయలక్ష్మి



సగర సంఘం ఆధ్వర్యంలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివ ృద్ధి చెందుతుందని జెఎన్‌టియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయలక్ష్మి అన్నారు. తెలంగాణ సగర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే మహిళలకు మొదటి స్థానం ఇచ్చి గౌరవించే సంస్కృతి, సాంప్రదాయం కేవలం భారతదేశంలోనే ఉందని ఆమె అన్నారు. ఇటువంటి దేశంలో ఉన్న మహిళలు మరింతగా అభివృద్ధి చెందాలంటే విద్యా పరంగా మరింత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించి, అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం పూర్తిగా అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. నేటి సమాజంలో నూతన ఒరవడితో మహిళలు ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశంలో ఇప్పటికే అత్యున్నత స్థానాలను మహిళలు అధిరోహిస్తున్నారని, కిందిస్థాయిలో మాత్రం మరింతగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం మొత్తం సైతం అభివ ృద్ధి చెందేందుకు కారణమవుతుందన్నారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ దేశంలో సమానత్వం, సాధికారత సాధ్యం కావాలంటే మహిళలు మరింతగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సమానత్వం దిశగా అన్ని వర్గాలను తీసుకుపోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు లోనవుతున్న కులాలను ఆదరించడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫలం అవుతున్నాయన్నారు. భవిష్యత్తులో సగరులు ముందడుగు వేయాలంటే మహిళలు చైతన్యవంతులై తమ కుటుంబాలతో పాటు కులాన్ని, జాతిని చైతన్యం చేస్తూ ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఎదిగేందుకు మహిళలు మరింత ముందడుగు వేయాలని సూచించారు. తెలంగాణ సగర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు పెద్దబుద్దుల మహేశ్వరీ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎన్‌టియు అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజలీ సగర, సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, సగర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రవంతి సగర, కోశాధికారి తంగడపల్లి పల్లవి సగర, సగర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర, కోశాధికారి సందుపట్ల రాము సగరలతో పాటు కుసుమ సగర, సృజన సగర తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో భార్యను హత్య చేసిన భర్త

చార్మినార్, మార్చి 11 ప్రభాతవార్త : భార్య ప్రవర్తనపై అనుమానంతో ఓ భర్త కత్తితో పొడిచి భార్యను హత్య చేసిన సంఘటన పాతబస్తీ బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బహదూర్‌పుర పోలీసుల కథనం ప్రకారం.. ఉడంగెడ్డ ప్రాంతానికి చెందిన తులజప్ప సోనీ అలియాస్ అనిత (40)లు భార్యా భర్తలు.వీరికి కొడుకు,కూతురు కలరు. భార్యా భర్తలిద్దరు కలిసి పాతబస్తీలోని వైన్ షాపుల పరిసర ప్రాంతాలలో చెత్త కాగితాలు, సీసాలు, బాటిళ్లను వేరుకుని వాటిని అమ్మి వచ్చే డబ్బులతో జీవనాన్ని గడుపుతున్నారు. కాగా భర్త తులజప్పకు భార్య సోనీ అలియాస్ అనిత ప్రవర్తనపై అనుమానం కలగటంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 10వతేదీ శుక్రవారం రాత్రి అనిత, తుల జప్పలు పురానాపూల్ శ్మశాన వాటిక దర్గా సమీపంలోని ప్రాంతంలో పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో భర్త తులజప్ప భార్య అనితపై కత్తితో పొడవటంతో మృతి చెందింది. మృతి చెందిన అనిత మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. భార్యను హత్యచేసిన భర్త తులజప్పను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


**COURT NOTICE**

**IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**

**A.S.No. 4 OF 2021**

**Between:**

**Mohammed Ali & another** ...Appellants

**AND**

**Smt. Sabera Begum and others** ...Respondents

**To,**

Sri. Imam Ali, S/o. Mohd. Shahabuddin, Occ: Business, R/o. H.No. 1-3-1039, Kavadiguda, Secunderabad-500080. ...R3

Please take notice that the Appellants have filed the above Appeal against you and other Respondents aggrived by the order and decreed order passed in IA No 57/2017 dated 02/11/2020 on the file of the III Senior Civil Judge, City Civil Court, Secunderabad and the above Appeal is posted for your appearance on **28/03/2023** at 10.30 A.M., failing which the matter will be decided in your absence and will be heard exparte.

**(By Order of the Court)**

Sd/- **A. RAJU, B.Com., LL.B.**, Advocate, Plot No.23, Rajiv Nagar, ( Behind Sai Baba Temple) Bhoodevi Nagar, Venkatapuram, Secunderabad-500015. **Cell: 9849340441**

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client SRI Baddam srikanth Reddy, S/o Baddam Venkat Reddy had lost Original Link Registered Sale Deed, Dated 30.01.1990 bearing Document No.1114/1990 in respect of Plot No.468, admeasuring 225 sq.yds or 188.2 sq.mts in Sy.Nos.60, 74, 75 & 76, situated at Munganoor Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.467, South: Plot 469, East: 30 Feet Wide Road, West: Plot No.427 while he was shifting the house from Koheda Village to Vanasthalipuram. If any person or persons finds the said Original Link Registered Sale Deed, Dated 30.01.1990 bearing Document No.1114/1990 the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client. Hence this Public Notice.

**Sd/-VEERABABU GANDU,** Advocate, Plot No.1, H.No.2-63/1, Tulasivanam Colony, Munaganoor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District. **Phone: 9030088996**

**PUBLIC NOTICE**

The Public in general are hereby informed that my clients **SRI DAGA MANOHARLAL JAIN AND SRI DAGA HITENDER KUMAR JAIN AND DAGA ANIL KUMAR JAIN,** intends to purchase the building consisting of Municipal Nos.1-10-122/17 & 1-10-122/17/1, on a land admeasuring 166.66 Sq yards or 139.34 Sq Meters, situated at Ashok Nagar, Hyderabad and entire Ground Floor and First Floor of House bearing Municipal No.1-10-122/15, on land admeasuring 166.66 Sq yards situated at Ashok Nagar, Hyderabad from its owner and Possessor **SMT A SWARNA LATHA, SRI A V MALAKONDESHWAR RAO AND A SWARNALATHA,** paid Token advance and entered into Agreement of Sale. Therefore my clients hereby calls upon the public in general that, if anybody is having any objection or interest, they may contact the undersigned with all the original documents within seven (7) days from the date of the notice, otherwise my client will proceed with sale transaction as if there are no objection from any quarter.

**N VIMAL KUMAR JAIN,** Advocate, 3-4-218, Kachiguda Hyd. **Ph: 9396537756**

**IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

**G.WO.P. No.20 OF 2023**

BETWEEN: -
1. Kuchukuntla Prasanna W/o Late K. Tirumala Venkata Reddy, aged about: 38 years, Occ: Household,
2. Kuchukuntla Ashritha Reddy D/o Late K. Tirumala Venkata Reddy, aged about: 11 years, Occ: Student,
3. Kuchukuntla Niroop Reddy S/o Late K. Tirumala Venkata Reddy, aged about:09 years, Occ: Student,
all R/o Plot No.27, Sriram Nagar Colony, Kapra, ECIL post, Hyderabad – 062.

**Petitioner No.2 & 3 being minors** Rep. by their mother/ guardian Petitioner No.1 **--- Petitioners**

**AND**

All Concerned **--- Respondents**

To

All Concerned **....Respondents**

Please take notice that the above O.P is filed by the Petitioners seeking permission to appoint the Petitioner No.1 as guardian to the person and property of minors Petitioner No.2 and 3, and to permit the Petitioner No.1 to alienate the petition schedule properties i.e., semi-finished residential Flat No.201, consisting of 2140 Sft., of super builtup area, in Second Floor and Flat No.501, consisting of 2140 Sq.fts of super builtup area in Fifth Floor, of the residential complex "MAHAVEER ARCADE", on northern part of the premises, No.42-593/2, (PTIN No.117100811), (Old Nos.42-23/7 & 42-593), on part of Plot, No.Part B/2 and southern part of the residential premises, No.42-593/1, (PTIN No.1171003802), (Old Nos.42-23/7 & 42-593), on part of Plot. No.B/1, with an undivided share of 77.30 Sq.Yds., or 64.62 Sq.Mtrs., out of it's total land area of 773 Sq.yds., or 646.22 Sq.mtrs., together with earmarked car parking place in the parking area provided thereto, under survey Nos.357/1 & 357/2, situated at Green Hills Colony, Moula-Ali, within the limits of Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Circle, Medchal-Malkajgiri District, towards 2/3rd undivided share of Petitioner No.2 and 3 and to execute sale deed or sale deeds in favour of the prospective purchaser/s on behalf of minor Petitioners No.2 and 3, and the same is posted on 04-04-2023. If any person's having any objection/claims kindly appear either in person or through an Advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

**//BY ORDER OF COURT//**

**Sd/-T. NARSIMHA REDDY** ADVOCATES, H.No.1-7-99/A, "Arunodaya", Beside 'Sony Centre', Kamalanagar, ECIL Post, Hyderabad - 062. **Cell: 9849373312**

# సిఎం కేసీఆర్ ఇచ్చిన మరో వరం టిమ్స్ : ఎమ్మెల్యే


ప్రారంభం సందర్భంగా పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్నిదృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు టీమ్స్ ద్వారా వరం ఇచ్చారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే డాక్టర్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు.గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో నిర్మిస్తున్న టిమ్స్ సూపర్‌స్పషాలిటీ హాస్పిటల్ సెల్లార్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రజానీకానికి టీమ్స్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ 1200 వందల కోట్ల రూపాయలతో, 1000 పడకల ఆసుపత్రిని కానుకగా ఇచ్చారని తెలిపారు. భారత దేశంలోనే ఇది ఎతైన బిల్డింగ్ అని, గ్రౌండ్‌ప్లస్ 26 అంతస్తులు ఇప్పటివరకు మన దేశంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడ లేదన్నారు. మా మేనిఫెస్టోలో చేప్పినట్లుగా గడ్డిఅన్నారం ఫ్రూట్‌మార్కెట్‌ను తరలించామని, ఆసుపత్రి నిర్మాణం అంత ఆశామాషి కాదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని పనులు ప్రారంభం కాలేదని, ప్రజలను ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు నాపై వ్యక్తి గత ఆరోపణలకు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## విజయ దుర్గ మల్లేశ్వర ఆలయంలో వైభవంగా దేవిక ఇష్టి యాగం


వార్షికోత్సవంలో దేవిక ఇష్టియాగం నిర్వహిస్తున్న దృశ్యం

**కుషాయిగూడ, మార్చి 11 ప్రభాతవార్త :** దేవిక ఇష్టియాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చివరి రోజున శ్రీశ్రీశ్రీ యామవరం అనంతకృష్ణ వాజపేయాది చేతుల మీదుగా దేవిక ఇష్టయాగాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దేవిక ఇష్టియాగం అరుదుగా నిర్వహిస్తారని నిర్వహణ ద్వారా సంపూర్ణ సహకారం లభిస్తుంది అన్నారు. సాయి కిరణ్ శర్మ, సాయి కృష్ణ చర్మ ల బృందం గత ఐదు రోజులుగా నిత్యాగరిస్టులై వేద బ్రాహ్మోత్తములైన బృందం చేత నిర్వహించిన వార్షికోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు సుహాసినిలు హాజరవ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన సలహాదారులు భరద్వాజ్ , జ్యోతిర్మయాచారి,అధ్యక్షులు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్, కోశాధికారి చౌదరి, కార్యదర్శులు శ్రీహరి, ఉపేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ త్రివేణి ఉడాన్ ఎడ్యుకేషన్ ఫెస్ట్


బతుకమ్మలు ప్రదర్శిస్తున్న చిన్నారులతో డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** చంపాపేటలోని శ్రీ త్రివేణి పాఠశాలలో నిర్వహించిన ఉడాన్ ఎడ్యుకేషన్ ఫెస్టివల్ అందరిని ఆకట్టుకుంది. నర్సరీ నుంచి రెండవ తరగతి వరకు చదువుతున్న విధ్యార్థులు తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను కళ్లకు కట్టినట్లుగా తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో చార్టులు, మోడల్స్, నాటక ప్రదర్శనల రూపంలో దాదాపు 250 కు పైగా ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. పండ్లు, కూరగాయలు తినడం వల్ల కలిగే లాభాలు, హెల్తీ ఫుడ్, జంక్ ఫుడ్‌ల మధ్య తేడాలు, నేషనల్ సింబల్స్, వెదర్ చార్ట్, మ్యాజిక్ వర్డ్స్, స్పెల్ బి, డొమెస్టిక్, వైల్డ్ ఎనిమల్స్, బతుకమ్మల్లోని రకాలు, ఎవరు గొప్ప నాటకం, షేప్స్ స్కిట్ వంటివి అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఎగ్జిబిట్స్ గురించి చిన్నారులు వివరించినతీరు అందరిని అబ్బురపరిచింది. పాఠశాల డైరెక్టర్ కె.గోవర్ధన్‌రెడ్డి ఎగ్జిబిట్స్‌ను తిలకించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. చదువుతోపాటు చిన్నారుల్లో కళాత్మక నైపుణ్యం పెంపొందించే దిశగా తాము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కాంగ్రెస్ జోడో యాత్రకు స్పందన : పరమేశ్వర్‌రెడ్డి


జోడో యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**రామంతాపూర్, మార్చి 11 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో సిఎం కెసిఆర్ పేరుతో ఉన్న కాలనీకి రోడ్డు లేదని, మంత్రి పేరుతో ఉన్న కాలనీకి డ్రైనేజీ లేదని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి. రఫీక్ ఆధ్వర్యంలో జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైందన్నారు. సాక్షాత్తూ సిఎం కెసిఆర్ పేరుతో ఉన్న కాలనీలకే మౌళిక సదుపాయాలు లేవని దుయ్యబట్టారు. ఇంటినెంబర్లు, రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, ప్రజలకు వెంటనే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, ఎం.డి.తౌఫిక్, పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి,సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు, రఘుపతిరెడ్డి, సుర్వి మురళీగౌడ్, ప్యాట మురళీ, ఆకిటి ఆగంరెడ్డి, బాకారం లక్ష్మణ్, ప్రకాష్ రెడ్డి, కొంపల్లి బాలరాజు, కాలేరు జైనవీన్, లింగంపల్లి రామకృష్ణ, పస్తం శ్రీరాములు, అంజనేయులు, జగదీష్, పెద్దిరాజు, సందీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన : కార్పొరేటర్ సునీతయాదవ్


బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత తదితరులు

**మల్కాజిగిరి, మార్చి 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ పరిధిలోని ఉత్తమ్‌నగర్‌లో 55 లక్షలతో చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్ ఉన్న పనులను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలను వేధింపులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం


ప్రధాని దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

**మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మహిళలను వేధింపులకు గురిచేస్తుందని మలక్‌పేట బిఆర్ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి కె.మారుతి పేర్కొన్నారు. మలక్‌పేటనుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలంగాణ భవన్‌కు తరలి వెళ్లి బిఆర్ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, ఫౌండర్ రూప్‌సింగ్‌లతో కలిసి ప్రధాని మోడి దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్య లు చేయడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం : లక్ష్మారెడ్డి


అన్నదానం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**కుషాయిగూడ, మార్చి 11 ప్రభాతవార్త :** అన్నదానం మహాదానమని బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ డివిజన్ కైలాసగిరి కమాన్ సాక్షి గణపతి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ఎంతో పుణ్య కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్పేట్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి, గుమ్మడి జైపాల్ రెడ్డి, అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, జలగం వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, శంకర్ యాదవ్, దూసరి నవీన్ గౌడ్, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేట మార్కెట్‌లో రేపు ఉచిత వైద్య శిబిరం

**మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త :** మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అసోసియేషన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బ్లూస్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్, అయ్యప్ప సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అగ్రి ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బ్లూస్ అధ్యక్షుడు మారేపల్లి విజయానంద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, దేవర రాజేశ్వర్, లయన్ రఘునాథ్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, డాక్టర్ ప్రభాకర్ ఆనంద్, వనం సురేందర్, పురం రవికుమార్, ఎస్‌జిఎస్ దామోదర్, రవీందర్‌రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## నేడు చంపాపేటలో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

**సైదాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** ఖేలో భారత్‌లో భాగంగా సైదాబాద్‌డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, సికింద్రాబాద్ అసెంబ్లీ బిజెపి ప్రభారి కొత్తకాపు రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో చంపాపేటలోని బాలాజిగార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణా ఓపెన్ స్టేట్ లెవల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేలో బారత్ లక్ష్యమని అన్నారు.

## వరంగల్ రహదారిలో కొత్త రోడ్లు వేయాలని వినతి : బేతి


మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ వెంట రోడ్డుకు ఇరువైపులా కొత్త రోడ్లు వేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ వరంగల్ రహదారి అధ్వాన్నంగా తయారైందని, ఉప్పల్ డిఎస్ఎల్ నుంచి నారపల్లి వరకు కారిడార్ నిర్మిస్తున్నారని, అయితే పనులు త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని,వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. రోడ్డు వెంట దుమ్ము లేచి వాహనదారులు, దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా మీర్‌పేటలో మల్టీపర్పస్ పంక్షన్‌హాల్ నిర్మించాలని సూచించారు. దీనిపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బధిర ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు


మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త :** శ్రీపురం కాలనీ కమ్యూనిటీహాల్, మలక్ పేట, తెలంగాణ బధిర ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, టియన్‌జిఓ మహిళ అధ్యక్షురాలు బండారు రెచల్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బధిర బాల బాలికలకు ఆటల, నృత్య, సాంస్కృతిక, ఇతర పోటీలు నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో డేవిడ్ సోఫియా ప్రణతి, కీర్తి, జానకి (ఫిన్ సంస్థ డైరెక్టర్) చైతన్యలు ఎంతో కృషి చేసారు. అనంతరం బధిర సమాజానికి వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, డిఈఎఫ్ సంస్థ సిఈఓ కుమారీ, మిరియాల రమ్య, జాతీయ మిస్ ఇండియా మాట వినికిడి లోపం గల బధిరురాలు కుమారీ ముస్కు సరిత, ప్రభుత్వ సైగల బాషా అనువాధకురాలు భరద్వాజ కీర్తన, జి సూర్య కాంతం, జ్యోతి, జిల్లాల నుండి 300 మంది బధిర మహిళలు హాజరయ్యారు.

## ఉచిత సదస్సులు నిర్వహించడం అభినందనీయం : మురళీధర్‌రావు


జ్ఞాపికలను అందజేస్తున్న మురళీధర్‌రావు

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమని బిజెపి జాతీయనాయకుడు మురళీధర్‌రావు, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్, జిల్లా హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో బచ్చన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్‌స్కూల్ ఆవరణలో లైన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేటఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సుకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్థానిక కాలనీ వాసులు 150 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ నీలిమ, పండ్లమార్కెట్ మాజీ డైరెక్టర్ పుటం పురుషోత్తంరావు, జిల్లా చైర్మన్ సైకం రేణుకరెడ్డి, ఎంఎన్‌జే రీజినల్ హాస్పిటల్స్ వైద్యులు జయలత, సౌజన్య, ఆమిన్, పూజిత, ఎస్.సర్వేశ్వర్‌ప్రసాద్, రమాదేవి, జయమోహన్, ఎంపీ విజయరెడ్డి, ప్రియదర్శిని, కొట్టం జంగయ్యయాదవ్, పాఠశాల చైర్మన్ జితేంద్రదేవి పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బిజెపి జెండా ఎగురవేయాలి : ఎన్వీఎస్ఎస్


ఎన్వీఎస్ఎస్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న యువకులు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో ఉప్పల్‌లో బిజెపి జెండా ఎగురడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బిజెపి హబ్సిగూడ డివిజన్ ఇంచార్జీ మార్నెని ఫణీందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ సరస్వతినగర్, సూర్యనగర్, రాజ్‌నగర్‌కు చెందిన పలువురు యువకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. మార్నెని పణీందర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రభాకర్ నాయకత్వంలో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. బిజెపిలో భారీగా చేరికలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్, కె.సతీష్, రాజుచారి, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుమన్, సాయి, రాజు తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గొరిగె కృష్ణ, ఒబిసి అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు


మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమతి ప్రణవి శిష్య బృందంచే ఆంధ్ర నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కుంభ హారతి, అలరింపు, మూషిక వాహన, అదిగో, అల్లదిగో, వినాయక కౌతం, త్రిపుర సంహారం శబ్దం, చక్కని తల్లికి, తిల్లాన, శివకైవారం, విష్ణుకైవారం, దండ మొకటి తదితర అంశాలను కళాకారులు అనూష, హరిణి, దీప్తి, రూప, అమూల్య, అన్వి, వైష్ణవి, బ్రహ్మణి, తన్మయ, పావని తదితరులు ప్రదర్శించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు


ఆలయంలో యజ్ఞం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

**నాచారం, మార్చి 11 ప్రభాతవార్త :** నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, యజ్ఞంలో ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, డా. రమేష్, టిల్లు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మహిమ కల్గిన అమ్మవారిని పూజిస్తే అన్ని శుభాలు జరుగుతాయని మేకల ముత్యం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవికుమార్ శర్మ, పవన్ శర్మతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు : మురుకుంట్ల


బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కవితపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపుత వ్యవహరిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్లకవితపై బిజెపినేత బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్‌నగర్ వద్ద బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన పునరావృతం అయితే తగినబుద్ధి చెబుతామని హెచ్చరించారు. బండి సంజయ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెల్లి వెంకట్‌రెడ్డి, నేలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, అల్లావుద్దీన్ పటేల్, దుబ్బాక శేఖర్, షఫీ, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, పబ్బు శ్రీనివాస్, మారం సుజాత రెడ్డి, ఊర్మిళ, అనురాధ, కౌసల్య, జయమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల నిరసన


ఎమ్మెల్సీ కవితపై వ్యాఖ్యలకు నిరసనగా బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఉప్పల్ చౌరస్తాలో బిఆర్ఎస్ నేతలు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు ఉప్పల్ చౌరస్తాలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ బండి సంజయ్ చేసినవ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎమ్మెల్సీ కవితకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మేకల హనుమంతరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మనీష్ సుగంధి, ఆలే రమేష్, సమీర్, ముత్యాల మధు, బోసాని పవన్, ఆనంద్, మహిళా నాయకురాలు సంధ్య, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై సదస్సు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** మహిళలు అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తమ వంతు కృషి చేయాలని ఉప్పల్ డిప్యూటి కమిషనర్ సి.అరుణకుమారి సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి, ఎఎంసి శైలజ, ప్రాజెక్ట్‌అధికారి రమాదేవి మాట్లాడుతూ మహిళలు అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు వివిధ ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం అభినందనీయమన్నారు. మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు పరిశీలించి అభినందించారు.

## ఎన్నికల ప్రచారాన్ని తలపించిన కాంగ్రెస్ జోడో పాదయాత్రలు


పాదయాత్రల్లో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న చల్లా నర్సింహారెడ్డి, పారిజాత, భాస్కర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ఎన్నికల ప్రచారాన్ని తలపించింది. గుర్రంగూడలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పోచమ్మ ఆలయంలో పూజలు చేసి పాదయాత్రలను ప్రారంభించారు. రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదరి ్శ, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్, డిసిసి ఉపాధ్యక్షుడు బంగారు బాబు తదితరులు గు ర్రంగూడ పాత గ్రామం, కాలనీల్లో పాదయాత్రలు చేస్తూ ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. అనంతరం జరిగిన సభలో వారు బిఆర్ఎస్,బిజెపిల వైఫల్యాలను ఎండగట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, అమృతానాయుడు, సామ వరుణ్ రెడ్డి, గొరిగె అయిలమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా లార్డ్స్ స్కూల్ వార్షికోత్సవం


సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన లార్డ్స్ విద్యార్థులు

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో లార్డ్స్ హై స్కూల్ 18వ వార్షికోత్సవం కనుల పండువగా జరిగింది. లార్డ్స్ విద్యా సం స్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి. శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ప్రముఖ సైకాలజిస్టు, లైవ్ స్కిల్ కోచ్ జవహర్ లాల్ నెహ్రూ ఈ అభ్యాస అకాడమీ సిఇఓ ఫణి పవన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు లార్డ్స్ విద్యాసంస్థలు చక్కని బాటలు వేస్తున్నాయని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్, విద్యా సంస్థ డైరెక్టర్లు శ్రీలత,అనూరాధ, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పందన ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు


మహిళలను సన్మానిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, మార్చి 11 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్-2లో స్పందన మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కవిత, శ్రీ రేణుక రాజేశ్వరి శక్తిపీఠం పూజారి నవీన్ శర్మలు విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, ఉన్నతమైన స్థాయికి ప్రతివ్యక్తి చేరుకోవడంలో మహిళపాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సంతోష్, సురేందర్‌రెడ్డి స్పందన మహిళా మండలి అధ్యక్షురాలు ప్రవీణ, జ్యోతి, పద్మ, రాణి, జ్యోతి, రాజేశ్వరి, సుమతి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శనివారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్‌నాయక్, కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, ధరంకార్ జ్యోతి కిశోర్, రవినాయక్, పల్లె పాండుగౌడ్, లలితా జగన్, పి.జోజిలత పాటు సుర్వి లతా శేఖర్, తీగల సాయినాథ్‌రెడ్డి, రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్‌పై మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు.

## శాంతి, సౌభ్రాతృత్వానికి నిదర్శనం ఉర్సు: దేప భాస్కర్‌రెడ్డి


బాబాకు చద్దర్, పూలు సమర్పిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** పహాడీషరీఫ్‌లోని చారిత్రక హ్జాత్ బాబా షర్ఫుద్దీన్ దర్గాలో జరుగుతున్న ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి దర్గాను సందర్శించి బాబాకు చద్దర్, పూలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్‌రావు, నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్, అహ్మద్ బామ్, మన్న రవి, సయ్యద్ అఫ్జల్, మహ్మద్ బారి, ఖాద్రి, ఫయాజ్, రంజిత్, పవన్, కౌశిక్ ప్రమోద్, జెమిని తదితరులు పాల్గొన్నారు.